# జల్లికట్టు క్రీడ చట్టబద్ధతపై సుప్రీం సంచలన తీర్పు

**న్యూఢిల్లీ :** తమిళవాడు సంప్రదాయ క్రీడ జల్లికట్టుపై తమిళవాడు చట్టాన్ని సుప్రీంకోర్టు గురువారం సమర్థించింది. జంతు హింస చట్టం ఈ క్రీడకు వర్తించదని తెలియజేసింది. 2014లో ఈ క్రీడపై సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పును తాజాగా సవరించింది. తమిళనాడులోని జల్లికట్టు, కర్ణాటకలో కంటల, మహారాష్ట్రలో ఎడ్లబళ్ల పోటీల నిర్వహణకు అనుకూలంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసి న చట్టాలు రాజ్యాంగబద్ధమేనని ఐదుగురు సభ్యు ల ధర్మాసనం తీర్పు చెప్పింది. జంతువులపై క్రూరత్వనిరోధక చట్టానికి ఈ రాష్ట్రాలు సవరణ చేయడాన్ని సమర్థించింది. తమిళ సంస్కృతిలో జల్లికట్టు ఓ భాగమని ఆ రాష్ట్రప్రభుత్వం తెలియజేసిందని ఈ సందర్భంగా వ్యా ఖ్యానించింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టేసిం ది. తమిళనాడులో పొంగల్ పండగ సమయంలో జల్లికట్టు ఆట ఆడడం సంప్రదాయంగా వస్తోంది. అయితే దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో 2014 లో సుప్రీంకోర్టు నిషేధం విధించింది. యానిమల్ వెల్ఫేర్‌బోర్డ్ ఆఫ్ ఇండియా వర్సెస్ ఏ నాగరాజు అండ్ అదర్స్ కేసులో సుప్రీంకోర్టు 2014లో తీర్పు చెబుతూ జల్లికట్టు వంటి కార్యకలాపాలను నిషేధించింది. ఈ క్రీడ జంతువులపై 1960 నాటి హిం స నివారణ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకు వ స్తుందని అప్పుడు కోర్టు పే ర్కొంది.

అయితే ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడులో ఆందోళనలు సాగాయి. ఈ సమయంలోనే జల్లికట్టును ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ చట్టం నుంచి తొలగిస్తూ 2016లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ తరువాత 2017లో తమిళనాడు ప్రభుత్వం జల్లికట్టుకు అనుకూలంగా ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ చట్టానికి సవరణలు చేస్తూ కొత్త చట్టం తీసుకొచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులోఅనేక పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై గత ఏడాది సుప్రీం కోర్టు విచారణ జరిపింది. హింస ఉన్నంత మాత్రాన నెత్తుటి క్రీడ అనలేమని వ్యాఖ్యానించింది. తరువాత తీర్పు ను రిజర్వు చేసింది.

తాజాగా దీనిపై తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన తీర్పు లో రాష్ట్రాలు చేసిన సవరణలు సరైనవేనని చెప్పిం ది. ఈ సవరణలను 'కలరబుల్ లెజిస్లేషన్స్' అని చెప్పలేమని పేర్కొంది. భారత రాజ్యాంగంలోని ఏ డో షెడ్యూల్, రెండో జాబితాలోని 17వ ఎంట్రీ ప్ర కారం ఈ సవరణలను చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని స్పష్టం చేసింది. జస్టిస్ కేఎం జోసఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

# తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించండి

### అమెరికా కోర్టు కీలక తీర్పు

### ముంబై ఉగ్రకేసు కదలిక



**న్యూయార్క్ :** 26/11 ముంబై ఉగ్రదాడుల ఉదంతంలో నిందితుడు తహవూర్ రాణాను భారతదేశానికి విచారణకు తరలించే ప్రయత్నం విజయవంతం అయింది. ఈ పాక్ సంతతికి చెందిన కెనెడియన్ వ్యాపారవేత్తను విచారణకు భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా కాలిఫోర్నియా కోర్టు అనుమతిని ఇచ్చింది. 2008 నాటి దారుణ దాడులకు సంబంధించి రాణా పాత్ర ఉందని, ఆయన దాడులకు ప్రధాన సూత్రధారి అని భారత దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నెలరోజుల్లో అమెరికా పర్యటనకు వెళ్లుతున్న దశలోనే న్యాయస్థానం నుంచి ఈ కీలక ఉత్తర్వులు వెలువడ్డాయి. 62 సంవత్సరాల రాణాను భారత్ అమెరికాల మధ్య ఉన్న నేరస్తుల అప్పగింతల ఒప్పందం పరిధిలో భారత్‌కు పంపించాలని ఇటీవలే మెజిస్ట్రేట్ జడ్జి జాక్వెలిన్ చూల్జియన్ 48 పేజీల తీర్పు వెలువరించారు. భారతదేశం సమర్పించిన అన్ని పత్రాల పరిశీలన, అప్పగింతకు ఉన్న కారణాలను పరిశీలించిన తరువాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి అప్పగింతకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వశాఖ తగు విధంగా ఏర్పాట్లు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అప్పటి ఉగ్రదాడులకు రాణా పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం రాణా అమెరికాలో 14 ఏండ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. కేసులో ప్రధాన నిందితుడు అయిన డేవిడ్ హెడ్లీకి రాణా సన్నిహితుడు. ముంబై ఉగ్రదాడులకు ముందు రాణా కొందరితో కలిసి ముంబైలో రెక్కీ నిర్వహించి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. అప్పటి ఉగ్రవాద దాడులలో 166 మంది చనిపోయారు. వీరిలో ఐదారుగురు అమెరికన్లు, కొందరు విదేశీయులు కూడా ఉన్నారు.

# 'కేరళ స్టోరీ' నిషేధంపై సుప్రీం స్టే

### మమతా బెనర్జీకి షాక్

**న్యూఢిల్లీ :** ది కేరళ స్టోరీ సినిమాపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సుప్రీంకోర్టు గురువారం నిలిపివేసింది. ఈ సినిమాను ప్రదర్శించే థియేటర్ల వద్ద భద్రత కల్పించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. భావోద్వేగాలు వాక్‌స్వాతంత్ర్యాన్ని నిర్దేశించజాలవని స్పష్టం చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) సర్టిఫికెట్ ఇచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పింది. సీజేఐ డివై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. మే 5న విడుదలైన ఈ సినిమాపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మే 8న నిషేధం విధించింది. తమిళనాడు ప్రభుత్వం కూడా పరోక్షంగా ఇలాగే చేసింది. ఈ సినిమా నిర్మాత సన్‌షైన్ ప్రొడక్షన్స్ ఈ నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ సినిమాను ప్రదర్శించడం లేదని పిటిషనర్లు తెలిపారు. దీనిపై స్పందించాలని మే 12న సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ఈ విచారణలో సినిమా ప్రదర్శన నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కేరళ హైకోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. 32 వేల మంది యువతులను ఇస్లాం లోకి మార్చినట్టు చెప్పిన విషయంపై ఓ ప్రకటనను మే 20 సాయంత్రం 5 లోగా ఈ సినిమాలో చేర్చాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ సినిమాకు సిబీఎఫ్‌సీ సర్టిఫికెట్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జులై రెండో వారంలో విచారణ జరుపుతామని తెలియజేసింది. అయితే ఈ సర్టిఫికేషన్ జారీపై చట్టబద్ధమైన అపీలు ఏదీ దాఖలు కాలేదని ఈ సినిమా నిర్మాత చెప్పారు. సీబీఎఫ్‌సీ సర్టిఫికేషన్‌పై అపీలును విచారించలేమని గతంలో చాలా తీర్పుల్లో చెప్పారని గుర్తు చేశారు.

# జ్ఞానవాపి శివలింగం కార్బన్ డేటింగ్

### మసీదు కమిటీ పిటిషన్‌పై నేడు సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్ లోని జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని శివలింగం వయసును నిర్ధారించడానికి కార్బన్ డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించడాన్ని జ్ఞానవాపి మసీదు కమిటీ సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరపడానికి సుప్రీం కోర్టు అంగీకరించింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారించాలని జ్ఞానవాపి మసీదు కమిటీ తరపున సీనియర్ న్యాయవాది హుజెఫా అహ్మది సీజేఐ డీవై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. అపీలు పెండింగ్‌లో ఉండగా, అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, తీర్పు రిజర్వు అయి, పెండింగ్‌లో ఉన్నప్పుడు కార్బన్ డేటింగ్ కోసం మరో దరఖాస్తు దాఖలు చేశారని చెప్పారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరపడానికి సీజేఐ మొగ్గు చూపారు. కానీ అదే రోజు సైంటిఫిక్ సర్వే ప్రారంభమవుతుందని హుజెఫా చెప్పగా, శుక్రవారం (మే 19) విచారణ జరుపుతామని సీజేఐ చెప్పారు.

# ఎపిలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభానికి ముహూర్తం ఖరారు

**మన తెలంగాణ**/హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌లో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. గుంటూరు1 మంగళగిరి రోడ్డు ఎఎస్ ఫంక్షన్ హాల్ పక్కన ఎపి బిఆర్ఎస్ కార్యాలయాన్ని ఈ నెల 21వ తేదీన (ఆదివారం) ఉదయం 11.35 గంటలకు ప్రారంభించనున్నారు. ఎపి బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు తోట చంద్రశేఖర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎపి ప్రజలు బిఆర్ఎస్‌ను చాలా బాగా ఆదరిస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉంటే, ఇటీవల తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎపిలో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాల్లో బిఆర్ఎస్ పోటీ చేయనున్నట్టుగా చెప్పారు. అలాగే ఎపిలోని 25 లోక్‌సభ స్థానాల్లో బరిలో దిగనున్నట్టుగా తెలిపారు. తెలంగాణ మోడల్ దేశమంతా విస్తరించాలని ప్రజలు ఆశిస్తున్నారని తోట చంద్రశేఖర్ చెప్పారు. బిజెపి దేశంలోని ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తోందని ఆరోపించారు.

### బీహార్ ప్రభుత్వ కులాల సర్వే

# హైకోర్టు తీర్పుపై స్టేకు సుప్రీం నో

**న్యూఢిల్లీ :** బీహార్ ప్రభుత్వం చేపట్టిన కులాల సర్వే నిలిపివేస్తూ పాట్నా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే ఇవ్వడానికి సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ కేసుపై తదుపరి విచారణ జులై 14న చేపడతామని ధర్మాసనం గురువారం వెల్లడించింది. పాట్నా హైకోర్టు ప్రస్తుత చీఫ్ జస్టిస్ కె.వి. చంద్రన్ నేతృత్వం లోని ద్విసభ్య ధర్మాసనం మే 4న బీహార్ ప్రభుత్వ కులాల సర్వే నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేశారు. దీన్ని సవాలు చేస్తూ బీహార్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కులాల వారీగా సర్వే చేపట్టడానికి బీహార్ ప్రభుత్వానికి రాజ్యాంగపరంగా ఎలాంటి అధికారం లేదని పాట్నా హైకోర్టు ఉత్తర్వులో పేర్కొంది. అంతకు ముందు ఈ కేసు రెండుసార్లు సుప్రీం కోర్టు ముందుకు రాగా, పాట్నా హైకోర్టుకు బదిలీ అయింది. గురువారం దీనిపై సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ రాజేష్ బిందాల్ సర్వే పేరున జనాభా లెక్కల సేకరణా కాదా అన్నది పరిశీలిస్తామని పేర్కొంది. ఈ ప్రక్రియ జనాభా లెక్కల సేకరణ అని అనేక సాక్ష్యాధార పత్రాల ద్వారా తెలుస్తోందని జస్టిస్ బిందాల్ పేర్కొన్నారు.


## సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్

SANGHI CEMENT
Turning Dreams into Concrete Reality

CIN : L18209TG1985PLC005581
నమోదిత కార్యాలయం : సంఘీనగర్ పి.ఓ., హయత్‌నగర్ మండలం
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 501511, ఇన్వెస్టర్ల ఇ-మెయిల్ ఐడి : companysecretary@sanghicement.com
టెలీ : 08415-242240, వెబ్‌సైట్ : www.sanghicement.com

**31 మార్చి, 2023 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితముల నమూనా**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | 31.03.2023 నాటి త్రైమాసికపు ముగింపు | 31.12.2022 నాటి ఇంతకు ముందు త్రైమాసికపు ముగింపు | 31.03.2022 నాటి ఇంతకు ముందు త్రైమాసికపు ముగింపు | 31.03.2023 నాటి సంవత్సరపు ముగింపు | 31.03.2022 నాటి సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి |
| 1 | మొత్తం ఆదాయం | 227.01 | 134.39 | 357.19 | 947.81 | 1,140.52 |
| 2 | లాభం/ (నష్టం) పన్ను మరియు అసాధారణ ఐటమ్‌ల ముందు | (104.56) | (117.98) | 8.89 | (325.70) | 56.75 |
| 3 | లాభం/ (నష్టం) పన్ను పూర్వము మరియు అసాధారణ ఐటమ్‌ల తరువాత | (104.56) | (117.98) | 8.89 | (325.70) | 56.75 |
| 4 | నికర లాభం / (నష్టం) పన్ను తరువాత | (104.56) | (143.95) | 6.32 | (325.70) | 40.62 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (103.82) | (144.01) | 6.04 | (325.10) | 40.49 |
| 6 | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 258.33 | 258.33 | 251.00 | 258.33 | 251.00 |
| 7 | రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) | - | - | - | - | 1,583.23 |
| 8 | సెక్యూరిటీస్ ప్రీమియం అకౌంట్ | 452.01 | 452.01 | 409.34 | 452.01 | 409.34 |
| 9 | నికర విలువ (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) | 1,415.81 | 1,519.63 | 1,690.91 | 1,415.81 | 1,690.91 |
| 10 | పెయిడ్ అప్ రుణ క్యాపిటల్/ రావల్సిన రుణములు | 777.55 | 777.55 | 305.00 | 777.55 | 305.00 |
| 11 | అవుట్ స్టాండింగ్ రీడీమబుల్ ప్రిఫెరెన్సెస్ షేర్లు | - | - | - | - | - |
| 12 | డెట్ ఈక్విటీ రేషియో | 0.98 | 0.92 | 0.75 | 0.98 | 0.75 |
| 13 | షేర్ ప్రకారం ఆదాయం (ఒక్కొక్కటి రూ. 10/-) (త్రైమాసికపు/ 9 నెలల ముగింపు కొరకు కాదు) | | | | | |
| | (ఎ) బేసిక్ (సగటు బరువుపై ఆధారపడి ఉంటుంది) | (4.14) | (5.73) | 0.25 | (12.88) | 1.62 |
| | (బి) డైల్యూటెడ్ (సగటు బరువుపై ఆధారపడి ఉంటుంది) | (4.14) | (5.73) | 0.25 | (12.88) | 1.62 |
| 14 | క్యాపిటల్ రెడెంప్షన్ రిజర్వ్ | 84.84 | 84.84 | 84.84 | 84.84 | 84.84 |
| 15 | డెబెంచర్ రెడెంప్షన్ రిజర్వ్ | - | - | - | - | - |
| 16 | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | -0.14 | -0.39 | 1.39 | -0.01 | 1.44 |
| 17 | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | -0.15 | -0.56 | 2.11 | -0.02 | 2.27 |
| 18 | ప్రస్తుత రేషియో | 0.76 | 0.97 | 0.71 | 0.76 | 0.71 |
| 19 | ప్రస్తుత రుణ రేషియో (%) | 30.56% | 29.93% | 39.80% | 30.56% | 39.80% |
| 20 | మొత్తం ఆస్తుల రేషియోకు మొత్తము రుణములు (%) | 41.26% | 40.71% | 36.12% | 41.26% | 36.12% |
| 21 | రుణగ్రహీత టర్నోవర్ | 15.73 | 8.26 | 17.24 | 12.86 | 15.95 |
| 22 | రుణగ్రహీత జాబితా (టైమ్స్) | 2.80 | 1.60 | 3.93 | 2.99 | 3.35 |
| 23 | ఆపరేటింగ్ మార్జిన్ (%) | -5.60% | -13.36% | 12.29% | -1.46% | 16.98% |
| 24 | నికర లాభం మార్జిన్ (%) | -46.33% | -107.69% | 1.78% | -35.08% | 3.60% |

**గమనికలు :**

1. సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) యొక్క రెగ్యులేషన్ 52తో చదువబడు రెగ్యులేషన్ 33 క్రింద 31 మార్చి, 2023 నాటి త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలలో పైన తెలిపిన వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. 31 మార్చి, 2023 నాటి త్రైమాసిక మరియు ఆర్తిక సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా **www.sanghicement.com** మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు అనగా **www.nseindia.com, www.bseindia.com** వద్ద కూడా లభ్యమగును.
2. పైన తెలిపిన ఫలితాలను 17 మే, 2023న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో డైరెక్టర్ల యొక్క ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు ఆమోదించడమైనది.

**సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు**
**(రవి సంఘీ)**
**చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్**

**ప్రదేశము: అహ్మదాబాద్**
**తేది: 17 మే, 2023**



**GTN INDUSTRIES LIMITED**
CIN No. L18101TG1962PLC054323
**Regd. Office:** Chitkul Village, Patancheru Mandal, Sangareddy District – 502 307, T.S.
**Corp.Off:** Plot No. 29, Nagarjuna Hills, Punjagutta, Hyderabad- 500 082, T.S. Ph. No(s). 040-43407777,
E-mail: sharedept@gtnindustries.com, Website: www.gtnindustries.com

**NOTICE**

Notice is hereby given that pursuant to Regulation 29 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations,2015 that a meeting of the Board of Directors of the Company will be held on **Friday, the 26 th day of May,2023** at Corporate Office, Plot No.29, Nagarjuna Hills, Punjagutta, Hyderabad to consider among other matters,the Audited Financial results of the Company for the quarter/year ended 31 st March,2023.

For **GTN Industries Limited**
(SD/-) **P. Prabhakara Rao**
Company Secretary

Place: Hyderabad
Date : 18-05-2023



**తెలంగాణ ప్రభుత్వం**
**రెవెన్యూ (భూ సేకరణ) శాఖ**

ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి.

**కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం. G1/1745/2023** **తేది: 16.05.2023**
**ప్రత్యేక ఉప కలెక్టర్ గారి ఫైల్ నెం. B/31/2023** **తేది: 06.05.2023**
**గెజిట్ నెంబరు. 94/2023** **తేది: 16.05.2023**

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన సిద్దిపేట జిల్లాలోని, చిన్నకోడూర్ మండలములోని చౌదారం గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 1.13 గుంటల ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రంగనాయక సాగర్ రిజర్వాయర్ RMC యొక్క RD3-RM2-LSM5 సబ్ మైనర్ కాలువ నిర్మాణ నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35, తేది: 30.06.2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-ఎ అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.
కావున సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూర్ మండలములోని చౌదారం గ్రామములో విస్తీర్ణం ఎ. 1.13 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూల్-1
గ్రామము: చౌదారం మండలము: చిన్నకోడూర్ జిల్లా: సిద్దిపేట

| సర్వే నెం. | సబ్ నెం. | హస్సా నెం. | విస్తీర్ణం ఎకరాలు | భూమి పట్టాదారు మరియు తండ్రి/భర్త పేరు | భూమి అనుభవదారు మరియు తండ్రి/భర్త పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | దక్షిణ | ఉత్తర | సర్వేనెం./సబ్ నెం./హస్సా నెం. వారీ వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 510 | పట్టా | 0.02 1/2 | గాడిచర్ల నారాయణ తండ్రి హన్మయ్య | గాడిచర్ల నారాయణ తండ్రి హన్మయ్య | 511, 512 | బిబి | 534 | 509, 497 | |
| మొత్తం | | | 0.02 1/2 | | | | | | | |
| 2 | 523 | పట్టా | 0.16 1/2 | గాడిచర్ల ఆంజనేయులు తండ్రి నారాయణ | గాడిచర్ల ఆంజనేయులు తండ్రి నారాయణ | 534 | 510 | 534 | 524, 522 | |
| మొత్తం | | | 0.16 1/2 | | | | | | | |
| 3 | 534 | ప్రభుత్వ | 0.19 1/2 | గాడిచర్ల నర్సయ్య భర్త బాలయ్య | గాడిచర్ల నర్సయ్య భర్త బాలయ్య | - | - | - | - | |
| 4 | 534 | ప్రభుత్వ | 0.03 1/2 | గాడిచర్ల నర్సయ్య తండ్రి బాలయ్య | గాడిచర్ల నర్సయ్య తండ్రి బాలయ్య | - | - | - | - | |
| 5 | 534 | ప్రభుత్వ | 0.11 | | గాడిచర్ల నారాయణ తండ్రి హన్మయ్య | - | - | - | - | |
| మొత్తం | | | 0.34 | | | | | | | |
| మొత్తం విస్తీర్ణం | | | 1.13 | | | | | | | |

ఇట్టి ప్రకటన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు చట్టప్రకారం భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాన్, మరియు వివరములు జిల్లా కలెక్టర్, సిద్దిపేట మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ యూనిట్-1, సిద్దిపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేట గారు ప్రత్యేక ఉప కలెక్టర్, భూ సేకరణ యూనిట్-1, సిద్దిపేట గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/ తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.
ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణపై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- తహశీల్దారు, చిన్నకోడూర్ మండలము
సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ.సే.) యూనిట్-1, సిద్దిపేట జిల్లా
సం/- అడిషనల్ కలెక్టర్, కాళేశ్వరం ప్రాజెక్ట్, సిద్దిపేట జిల్లా
సం/- జిల్లా కలెక్టర్, సిద్దిపేట జిల్లా

DIPR RO No. 251/LA-PP-ADVT/PUB/2023-24



## లిఖిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

LIKHITHA
Fueling The Future

నమోదిత కార్యాలయం : 8-3-323, 9వ అంతస్తు, వాసవీస్ MPM, గ్రాండ్, అమీర్‌పేట్ క్రాస్ రోడ్స్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, టిజి- 500073, ఇండియా
Website: www.likhitha.co.in, E-mail: cs@likhitha.in (CIN: L45200TG1998PLC029911)

**తేది. 31.03.2023 నాటి ఆడిట్ అయిన త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాల నమూనా**

(రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు | డిసెంబర్ 31, 2022 నాటి త్రైమాసికపు ముగింపు | మార్చి 31, 2022 నాటి త్రైమాసికపు ముగింపు | స్వతంత్ర: సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2023 నాటి సం॥పు ముగింపు | మార్చి 31, 2022 నాటి సం॥పు ముగింపు | ఏకీకృత: త్రైమాసికపు ముగింపు: మార్చి 31, 2023 నాటి త్రైమాసికపు ముగింపు | డిసెంబర్ 31, 2022 నాటి త్రైమాసికపు ముగింపు | మార్చి 31, 2022 నాటి త్రైమాసికపు ముగింపు | ఏకీకృత: సంవత్సరపు ముగింపు: మార్చి 31, 2023 నాటి సం॥పు ముగింపు | మార్చి 31, 2022 నాటి సం॥పు ముగింపు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి | ఆడిట్ అయినవి |
| 1 | మొత్తం ఆదాయం | 10,116.48 | 9,250.83 | 7,929.49 | 35,861.52 | 26,068.57 | 11,845.01 | 8,451.93 | 7,937.00 | 36,918.98 | 26,076.07 |
| 2 | నికర లాభం, (పన్నుకు పూర్వము, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్) | 2,148.58 | 2,018.61 | 1,808.41 | 7,916.61 | 6,047.40 | 2,287.71 | 2,028.08 | 1,909.10 | 8,145.93 | 6,148.09 |
| 3 | నికర లాభం పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 2,148.58 | 2,018.61 | 1,808.41 | 7,916.61 | 6,047.40 | 2,287.71 | 2,028.08 | 1,909.10 | 8,145.93 | 6,148.09 |
| 4 | నికర లాభం పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 1,623.71 | 1,548.73 | 1,367.02 | 6,004.37 | 4,546.57 | 1,673.18 | 1,544.42 | 1,432.53 | 6,029.68 | 4,612.07 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయము (పన్ను తరువాత లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 1,615.34 | 1,548.73 | 1,367.47 | 5,996.02 | 4,547.02 | 1,664.81 | 1,544.42 | 1,432.98 | 6,021.33 | 